




ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
18-3-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 197

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# సిక్స్ ప్యాక్ ఫైల్ ఎక్కడ పోయింది

**సీఎం సంతకానికే దిక్కులేకపోతే ఎలా..ఎక్కడ పోయిందో సిట్ ద్వారా వెతికి పట్టండి**



- ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది నిజం కాదా
- గత గవర్నర్ ప్రసంగాలకు..నేటికి ఏం తేడా
- గవర్నర్ ప్రసంగంలోనే తప్పులు దొర్లితే ఎలా
- ఐటి సెక్రటరీ ఎవరో వారిని తొలగించండి
- ఢిల్లీకి వెళ్లి నిధులు తేకుండా..నిధులు ఇచ్చి వస్తున్నారు
- 420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుంది
- కాంగ్రెస్ గ్యారెంటీలకు..ప్రభుత్వానికి జీరో వాల్యూ
- ధన్యవాద తీర్మానంపై ఎందుకు ధన్యవాదాలు తెలపాలి
- తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ విసుర్లు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాటల యుద్ధం నడిచింది. చర్చలో కెటిఆర్ మాట్లాడుతుండగా పలు సందర్భాల్లో మంత్రులు ఆయన ప్రసంగానికి అడ్డుపడ్డారు. ఈ క్రమంలో నేనే రాజు..

2లో

# రోహిత్ రెడ్డి సస్పెన్షన్?




- వదిలించుకోక తప్పని స్థితిలో బీఆర్ఎస్
- పార్టీకి గుదిబండలా మారిన మాజీ ఎమ్మెల్యే
- పదే పదే వివాదాల్లో తలదూరుస్తున్న నేత
- ఫాంహౌస్ డ్రగ్స్ పార్టీ కేసుతో ఇమేజ్ డ్యామేజ్
- ఇప్పటికే షోకాజ్ నోటీసు.. త్వరలో సస్పెన్షన్

తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డిపై బీఆర్ఎస్ అధిష్ఠానం సస్పెన్షన్ వేటు వేయనున్నట్లు తెలుస్తోంది. పదే పదే వివాదాల్లో తలదూరుస్తూ.. పార్టీకి తలనొప్పిగా మారారన్న ఉద్దేశంతో ఈ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. మొయినాబాద్ ఫాంహౌస్ లో డ్రగ్స్ పార్టీ, తుపాకీ కాల్పుల వ్యవహారంలో రోహిత్ రెడ్డి రిమాండ్ ఖైదీగా జైలుకు వెళ్లడంతో ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసిన బీఆర్ఎస్ అధినాయకత్వం.. త్వరలోనే సస్పెన్షన్ ఉత్తర్వులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

# అఫ్గానిస్థాన్‌లో పెను విషాదం

- కాబూల్ ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడి
- దాడిలో 400 మంది మృత్యువాత
- మంటల్లో చిక్కుకున్న ఆస్పత్రి భవనం
- దాడి ఘటనను తోసిపుచ్చి పాక్ ప్రభుత్వం



2లో



## పితృత్వ సెలవులపైనా నిర్ణయం తీసుకోవాల్సిందే

- దత్తత తీసుకున్నా..3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే
- పిల్లల పెంపకంలో తండ్రులకు కూడా భాగస్వామ్యం
- ప్రసూతి సెలవుల విచారణలో సుప్రీం కీలక ఆదేశాలు

## రాష్ట్రం కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళతాం

- అభివృద్ధి ఎజెండాగా మా ప్రయాణం
- జాతీయ పార్టీగా ఢిల్లీకి వెళుతూనే ఉంటాం
- కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, ప్రభాత సూర్య :** కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ.. ఈ విషయాన్ని కేటీఆర్ పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. టెక్నికల్‌గా మాట్లాడితే

2లో



## మీ సాయం మాకక్కర లేదు..

- అమెరికా చాలా శక్తివంతమైన దేశం
- హర్మోజ్ జలసంధి వ్యవహారం చూసుకుంటాం
- మిత్ర దేశాలకు ట్రంప్



## గ్రేటర్ ప్రజలకు గుడ్ న్యూస్!

- ఆస్తి పన్ను బకాయిల వడ్డీ పై 90% రాయితీ
- ఈనెల 31 వరకు ఛాన్స్
- భారీగా తగ్గనున్న బకాయిలు
- పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్న జిహెచ్ఎంసి

- మిగతా 2వ పేజీలో

# తెలంగాణ రైతులకు శుభవార్త!

“ రేవంత్ రెడ్డి సర్కార్ శుభవార్త చెప్పింది. ఎప్పుడెప్పుడా అని రైతులు ఎంతగానో ఎదురు చూస్తున్న రైతు భరోసా నిధుల విడుదలపై స్పష్టత వచ్చింది. సుదీర్ఘ చర్చల అనంతరం రైతు భరోసా నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. “




- ఈనెల 22న రైతు భరోసా
- ఏప్రిల్ చివరి వరకు
- మూడు విడతల్లో సాయం
- రైతుల్లో హర్షం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో**

తెలంగాణ రైతులకు గుడ్ న్యూస్. ఈనెల 22న రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ కానున్నాయి. మొత్తం కోటి 50 లక్షల ఎకరాలకు సంబంధించి

- మిగతా 2వ పేజీలో

## రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయానికి బాటలు

- 61 వేల మంది రైతులకు 'ఫార్మర్ కిట్లు' పంపిణీ ప్రారంభం
- రైతు నేస్తం 86వ ఎపిసోడ్ వేదికగా కార్యక్రమం
- ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని రైతులకు పిలుపు
- 20 నుండి 22 వరకు ఘనంగా 'రైతు మహోత్సవం'
- 22న నర్సెట్టలో సిఎం చేతుల మీదుగా రైతుభరోసా విడుదల
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



2లో

## కాంగ్రెస్‌లో చిచ్చు పెడుతున్నదే ఎమ్మెల్యే సంజయ్

- తనతో కలసి పనిచేయాలనడానికి ఆయన ఎవరు?
- ఇంతకు ఆయన ఏ పార్టీకి చెందిన వారో చెప్పాలి
- నాలుగు దశాబ్దాల కాంగ్రెస్ బంధాన్ని తెంపే కుట్ర
- తాను పార్టీ మారితే అందుకు కారణం సంజయ్ మాత్రమే
- మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**జగిత్యాల, ప్రభాత సూర్య :** తనను కాంగ్రెస్ నుంచి బయటకు పంపింపేందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌ను ఎవరో వెనక ఉండి ప్రోత్సహిస్తున్నారని



# రోహిత్ రెడ్డి సస్పెన్షన్?

(మొదటి పేజీ తరువాయి)

మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి విషయంలో కఠిన వైఖరి అవలంబించాలని బీఆర్ఎస్ నాయకత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. వరుస వివాదాలతో వార్తల్లోకి ఎక్కుతూ పార్టీకి ఆయన గుదిబండ మారారని అధినాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. తక్షణమే ఆయనను బయటకు పంపేయాలనే యోచనలో గులాబీ పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవలి పరిణామాల నేపథ్యంలో రోహిత్ రెడ్డిని పార్టీలో కొనసాగిస్తే బీఆర్ఎస్ ప్రతిష్ఠకు మచ్చ వస్తుందన్న యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. మొయినాబాద్ ఫాంహౌస్ లో డ్రగ్స్ పార్టీ వ్యవహారం రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. డ్రగ్స్ కేసులో ప్రధాన నిందితునిగా ఉన్న పైలట్ రోహిత్‌రెడ్డిపై ఆ పార్టీ వేటు వేయనుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ కేసులో ఆయనకు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించిన నేపథ్యంలో పార్టీ క్రమశిక్షణ చర్యలకు సిద్ధమవుతోందని పోస్టులు వెల్లువెత్తుతున్నాయి. డ్రగ్స్ వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతను పార్టీలో కొనసాగిస్తే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని, ఆయనను సస్పెండ్ చేయడమే మంచిదని గులాబీ శ్రేణులు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ అంశంపై స్పందించకుంటే డ్రగ్స్ దందా.. అక్రమ వ్యవహారాలను.. పార్టీ పరంగా సమర్థించినట్లే అవుతుందని బీఆర్ఎస్ నేతలు కొందరు అధిష్ఠానంతో చెప్పినట్లు సమాచారం.

**ఫార్మాలిటీ కోసమే షోకాజ్..**

తన ఫామ్ హౌస్ పార్టీలో డ్రగ్స్ వినియోగం జరిగినట్లు వస్తున్న ఆరోపణల నేపథ్యంలో పైలట్ రోహిత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినట్లు భావిస్తున్న ఈ వ్యవహారంపై 7 రోజుల్లోగా లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని పార్టీ నాయకత్వం ఆదేశించింది. ఈ విచారణ పూర్తయ్యే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని రోహిత్ రెడ్డికి స్పష్టమైన ఆదేశాలదాయి. రోహిత్ రెడ్డి ఇచ్చే వివరణ అసంతృప్తిగా ఉంటే, పార్టీ నుంచి బహిష్కరించే అవకాశం, లేదా మరిన్ని కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. పార్టీకి చెందినవారు అక్రమ కార్యకలాపాలు, డ్రగ్స్ వంటి వాటితో ఏ విధమైన సంబంధాలు కలిగి ఉండటాన్ని బీఆర్ఎస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేసింది. ప్రస్తుతం తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారుతున్న తరుణంలో, కీలక నేతలపై ఇలాంటి ఆరోపణలు రావడం బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందికరంగా మారింది. అందుకే పార్టీ నాయకత్వం ఏమాత్రం ఉపేక్షించకుండా వెంటనే నోటీసులు జారీ చేసినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే రోహిత్ రెడ్డిని సస్పెండ్ చేయాలన్న నిర్ణయానికి అధిష్ఠానం వచ్చినట్లు తెలుస్తోంది. షోకాజ్ నోటీసులు ఫార్మాలిటీ కోసం మాత్రమేనని, నిబంధనల ప్రకారం వారం రోజుల గడువు ఇచ్చి ఆ తరువాత సస్పెన్షన్ లాంటి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అంటున్నారు. అయితే తనపై చర్యలు తీసుకుంటే పార్టీలోని పెద్దల సంబంధాలను బయట పెడాతనని ఆయన హెచ్చరిస్తున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం కావడంపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ కొనసాగుతోంది. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యేపై బీఆర్ఎస్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది

# తెలంగాణ రైతులకు శుభవార్త!

(మొదటి పేజీ తరువాయి)

రైతుల ఖాతాల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు జమ చేయడానికి రేవంత్ సర్కార్ రెడీ అయింది. ఇది నిజంగా తెలంగాణ రైతులకు గుడ్ న్యూస్. చాలా రోజులుగా సాయం కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో మరో ఐదు రోజుల్లో రైతుల ఖాతాల్లో ఈ నిధులు జమ కానుండడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. ప్రభుత్వ నిర్ణయం పై ఆనందం వ్యక్తం చేస్తున్నారు రైతులు.

**కొత్త దరఖాస్తులకు సైతం..**

కేవలం రైతు భరోసా మాత్రమే కాదు మరో తీపికబురు చెప్పింది రేవంత్ సర్కార్. ఇప్పటివరకు పంట పెట్టుబడి సాయం అందని రైతులు సైతం కొత్తగా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించింది. కొత్తగా భూమి పట్టా పొందిన వారికి ప్రభుత్వం ఈ ఛాన్స్ ఇచ్చింది. 2026 ఫిబ్రవరి 28 లోపు పట్టా పొందిన రైతులు ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హత కలిగిన రైతులు ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, బ్యాంక్ ఖాతా జిరాక్స్ కాపీలతోపాటు రైతు భరోసా అప్లికేషన్ ఫారం లో పూర్తి వివరాలు నింపి దరఖాస్తు చేసుకోవచ్చు. గ్రామాల్లో వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచిస్తున్నారు అధికారులు.

**సీఎం రేవంత్ చేతుల మీదుగా..**

ఈనెల 22న సిద్దిపేట జిల్లా నర్మెట్ట లో 70 లక్షల మంది రైతులకు సంబంధించి.. ఎకరంలోపు ఉన్నవారికి 3,590 కోట్లు బదిలీ చేయనున్నారు సీఎం రేవంత్. 20 రోజులకు రెండో విడతలు మరో 2650 కోట్లు జమ చేస్తారు. ఏప్రిల్ చివర్లో మిగిలిన రైతులకు మూడో విడత సాయం చేయాలని నిర్ణయించారు. రైతు భరోసా పథకం కింద ఎకరానికి ఏడాదికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం లభిస్తుంది. ఈ మొత్తం రెండు దఫాలుగా ప్రభుత్వం ఇస్తుంది. ఒక్కోసారి 6000 రూపాయల చొప్పున రైతుల ఖాతాల్లో జమ అవుతూ ఉంటుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## దత్తత తీసుకున్నా..3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

వెలువరించింది. మూడు నెలల కంటే ఎక్కువ వయసు ఉన్న బిడ్డను ఒక మహిళ దత్తత తీసుకుంటే.. ఆమెకు ప్రసూతి సెలవులను నిరాకరించడం సరికాదని తీర్పులో పేర్కొంది. ఆ బిడ్డ వయసుతో సంబంధం లేకుండా ఆ తల్లికి 12 వారాల సెలవు పొందడానికి అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. దత్తత వంటి మార్గాల్లో కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోవడం చట్టబద్ధమేనని వ్యాఖ్యానించింది. దత్తత తీసుకున్న బిడ్డకు కన్నబిడ్డకు మధ్య ఎలాంటి వ్యత్యాసం ఉండదు. ప్రసూతి సంరక్షణ కనీస హక్కు అని పేర్కొంది. మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్ ప్రకారం.. 3 నెలల కంటే తక్కువ వయసు ఉన్న బిడ్డను దత్తత తీసుకునే మహిళా ఉద్యోగులు 12 వారాలు వేతనంతో కూడిన ప్రసూతి సెలవు తీసుకోవడానికి అర్హత ఉంది. ఈ క్రమంలో పితృత్వ సెలవులపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్రానికి సుప్రీంకోర్టు తాజాగా సూచించింది. పిల్లలు, వారి తల్లిదండ్రుల అవసరాలకు అనుగుణంగా సెలవులను నిర్ణయించాలని పేర్కొంది. మాతృత్వ సెలవులపై కేసులో విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు మంగళవారం పితృత్వ సెలవులపై కూడా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. తండ్రులకు కూడా సెలవులు ఉండాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. పిల్లల పెంపకం కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాదని పేర్కొంది.

# గ్రేటర్ ప్రజలకు గుడ్ న్యూస్!

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు గుడ్ న్యూస్. ఈ మేరకు జిహెచ్ఎంసి ఒక అద్భుత అవకాశాన్ని కల్పించింది. పెండింగ్లో ఉన్న ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీలో ఏకంగా 90% రాయితీని ప్రకటించింది. వన్ టైం సెటిల్మెంట్ పథకం కింద ఈ వెసులుబాటు కల్పిస్తున్నట్లు జిహెచ్ఎంసి ప్రత్యేక ప్రకటన చేసింది. ఈ నెల చివరి వరకు అంటే మార్చి 31 వరకు మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుంది. పన్ను చెల్లింపు దారులు ఈ 15 రోజుల్లో పూర్తి తమ బకాయిలను క్లియర్ చేసుకుంటేనే భారీగా వడ్డీ భారం తగ్గనుంది. గ్రేటర్ హైదరాబాద్ ప్రజలకు ఇది నిజంగా మంచి వార్త. చక్కటి అవకాశం కూడా.

**పెరిగిన వసూళ్లు..**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఈ ఏడాది ఆస్తిపన్ను వసూలు భారీగా జరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే సమయానికి రూ.1984 కోట్ల రూపాయలు వసూల్ అయింది. ఈ ఏడాది మాత్రం అదే సమయానికి రూ.2186 కోట్లు వసూలు అయింది. నగరంలో మొత్తం 28.08 లక్షల మంది పన్ను చెల్లింపు దారులు ఉన్నారు. ఇప్పటివరకు 16.80 లక్షల మంది పన్నులు చెల్లించారు. దీంతో పన్నులను మరింత వేగవంతం చేసేందుకు.. మొండి బకాయిల వసూలుకు గాను ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా ఈ వడ్డీ రాయితీ ప్రకటించింది గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్. ఇంకా బకాయిలు ఉన్నవారు మీ సేవ కేంద్రాలు, జిహెచ్ఎంసి వెబ్సైట్ లేదా ఎం +నవీజ మొబైల్ యాప్ ద్వారా సులభంగా ఆన్లైన్లో చెల్లింపులు చేయవచ్చు.

**పారిశుద్ధ్యం పై ప్రత్యేక డ్రైవ్..**

మరోవైపు సుందరనగరం పై దృష్టి పెట్టింది జిహెచ్ఎంసి. నగరాన్ని శుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక డ్రైవ్ లను కూడా నిర్వహిస్తోంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మార్చి 6 నుంచి 16 వరకు నగరవ్యాప్తంగా పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగాయి. చెత్తాచెదారం తొలగించడం, ఫైళ్ల క్లియరెన్స్, ఈ వేస్ట్ సేకరణ వంటి కార్యక్రమాలను 150 డివిజన్లలో అమలు చేశారు. అయితే శతశాతం పన్నులు వసూలు లక్ష్యంగా ముందుకు సాగుతోంది జిహెచ్ఎంసి. వన్ టైం సెటిల్మెంట్ స్కీం పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వినూత్నంగా ప్రచారం చేస్తోంది. ఇప్పటికే బస్సు షెల్టర్లు, ఎఫ్ఎం రేడియో, సోషల్ మీడియా ద్వారా ప్రకటనలు కూడా ఇస్తున్నారు. రేపటి నుంచి నగరంలోని సినిమా థియేటర్లలో ప్రత్యేక ప్రదర్శనలు కూడా చేయనున్నారు.

# సిక్స్ ప్యాక్ ఫైల్ ఎక్కడ పోయింది

నేనే మంత్రి' అని మిడిసిపడ్డ వారు సంపద మూటగట్టుకు పోలేరని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల హామీ దస్త్రంపై సీఎం సంతకం చేశారని 2023 నాటి గవర్నర్ ప్రసంగంలో ఉంది. ఏళ్లు గడిచినా సీఎం సంకల్పం, చిత్తశుద్ధి ఏమైంది?తొలి క్యాబినెట్‌లోనే ఆరు హామీలకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు. బహిరంగ వేదికపై సీఎం సంతకం చేసిన దస్త్రం ఏమైందన్నారు. సీఎం ఫైల్‌కే దిక్కు లేకపోతే కాంగ్రెస్ మాటలు ఎవరు నమ్ముతారని, మాయమైన దస్త్రం కోసం సిట్ ఏర్పాటు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ఎవరు ధన్యవాదాలు చెప్పాలి.. ఎందుకు చెప్పాలని ప్రశ్నించారు. రైతులు, వితంతువులు, వృద్ధులు, నిరుద్యోగులు ఎవరు ధన్యవాదాలు చెప్పాలని నిలదీశారు. గ్యారంటీ కార్డులను భద్రపరచుకోవాలని చెప్పి మోసం చేయలేదా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు ఎక్కడ దాచిపెట్టాలో చెప్పాలన్నారు.కాంగ్రెస్ నేతలు ఢిల్లీ వెళ్లి నిధులు తెస్తారనుకుంటే.. నిధులు ఇచ్చి వస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గాదులు, ఉషస్సులు వస్తున్నాయ్.. పోతున్నాయ్.. ప్రజల జీవితాల్లో వెలుగులేవని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వం డిజాస్టర్ పాలన సాగిస్తోందని మండిపడ్డారు. ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు.. ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎగనామాలు.. పంగనామాలు.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల కోసం కోటి 25 లక్షల మంది చేసుకున్న ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయని కేటీఆర్ ప్రశ్నించారు. గ్యారంటీ కార్డులు బాకీ కార్డులుగా మారి వెక్కిరిస్తున్నాయని అన్నారు.

## కాంగ్రెస్‌లో చిచ్చు పెడుతున్నదే ఎమ్మెల్యే సంజయ్

మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనతో కలిసి పనిచేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తనకు ఆఫర్ ఇచ్చాడని సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి చెప్పారు. అసలు సంజయ్ ఏ పార్టీలో ఉన్నారు?, తనను ఎలా కలిసి రమ్మంటారని మండిపడ్డారు. నేను ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను. కాంగ్రెస్‌ని వదిలిపెట్టడానికి సంజయ్ కారణం అవుతారు. సంజయ్‌ని ఎవరు ప్రోత్సహిస్తున్నారో అర్థం కావడం లేదు. ఈ సమస్య పరిష్కారం అవుతుందని నేను అనుకోవడం లేదు. కాంగ్రెస్‌లోని మిత్రులు ఈ విషయంలో మాట్లాడు తున్నారు. నాకు కార్యకర్తల అభిప్రాయాలు ముఖ్యం. కాంగ్రెస్ అధిష్టానంది కూడా బాధ్యతే. నేను పార్టీని వీడటంలో సంజయ్‌ది ఒక్కటే పాత్ర కాదు. ఆరు గ్యారంటీల అమల్లో జాప్యం ఉంది.. అసంతృప్తి ప్రజల్లో ఉంది. నేను పార్టీని వీడితే పార్టీ అగుతుందా?, ఒక్కడు పోతే ఆగదు. కాంగ్రెస్లోకి వచ్చిన 10 మంది

ఎమ్మెల్యేలను దూరం పెట్టడమే పరిష్కారం. పార్టీ వారిని దూరం పెడుతుందా?. అలా అయితే కాంగ్రెస్లో సమస్యకు పరిష్కార మార్గం వచ్చినట్టే' అని జీవన్ రెడ్డి సూచించారు. సంజయ్ బీఆర్ఎస్‌లో ఉన్నారని స్పీకర్ అంటున్నారని.. కాంగ్రెస్‌లో కలిసి పనిచేయాలని సంజయ్ అంటున్నారన్నారు.

# అఫ్గానిస్థాన్‌లో పెను విషాదం

ఈ దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోయారని తాలిబన్లు ప్రకటించారు. ఈ దాడిలో ఆస్పత్రి పూర్తిగా ధ్వంసమైందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తాలిబన్ ప్రభుత్వం తెలిపింది. ఇదిలాఉంటే.. అఫ్గాన్ ప్రభుత్వ ఆరోపణల్ని పాకిస్థాన్ కొట్టిపడేసింది. కాబూల్‌లోని ఏ ఆస్పత్రిని కూడా తాము టార్గెట్ చేసుకోలేదని పేర్కొంది. అఫ్గానిస్థాన్ చెప్పేదాంట్లో నిజాలు లేవంది. ఇదిలావుంటే పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ దేశాల మధ్య ఘర్షణలు మూడో వారానికి చేరుకున్నాయి. ఇరుపక్షాలు భీకర దాడులకు పాల్పడుతున్నాయి. సరిహద్దుల్లో పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని.. పాక్ సైనికులు జరిపిన కాల్పుల్లో నలుగురు అఫ్గాన్ సైనికులు చనిపోయినట్లు ఆ దేశాధికారులు చెప్పారు. ఈ ప్రకటన వెలువడిన కొన్ని గంటల్లోనే కాబుల్‌లోని ఆస్పత్రిపై వైమానిక దాడికి పాల్పడినట్లు అఫ్గాన్ ఆరోపించింది.'కాబుల్‌లోని డి అడిక్షన్ సెంటర్‌పై పాక్ వైమానిక దళం దాడి చేసింది. ఈ దాడిలో భారీ ప్రాణ నష్టం జరిగింది. చాలా మంది గాయపడ్డారు. పాకిస్థాన్ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. దీనికి తగిన గుణపాఠం చెబుతాం' అని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తెలిపారు. అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడికి సంబంధించిన వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. దాడి అనంతరం ఆస్పత్రిలో భారీ పేలుడు సంభవించడంతో.. ఆకాశంలోని భారీగా మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు అందులో రికార్డయ్యాయి. మరో వీడియోలో భద్రతా సిబ్బంది టార్చ్‌లైట్ వెలుగులో శిథిలాల కింద నుంచి మృతదేహాలను వెలికి తీస్తుండగా, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. కాబూల్‌లోని డ్రగ్స్ రిహాబిలేషన్‌కు సంబంధించిన ఆస్పత్రిపై సోమవారం రాత్రి 9 గంటలకు పాక్ వైమానిక దాడి జరిపిందని అఫ్గానిస్థాన్ డిప్యూటీ ప్రభుత్వ ప్రతినిధి హమ్దుల్లా ఫిత్రత్ తెలిపారు. ఈ దాడిలో ఆస్పత్రి భవనం చాలావరకు ధ్వంసమైందని పేర్కొన్నారు.

## రాష్ట్రం కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళతాం

బీఆర్ఎస్ ఒక్క రూపాయి కూడా రుణం ఇవ్వలేదన్నారు. మహిళలంటే ఎందుకు చులకన అని మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు. మహిళా సాధికారతపై కేటీఆర్ హేళనగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'మీరు పావలా వడ్డీ ఇవ్వలేదు.. మేము ఇస్తున్నాం. గోబెల్స్ ప్రచారంలో బీఆర్ఎస్‌ను మించిన వారు ఈ ప్రపంచంలోనే ఎవరూ లేరు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకపోతే మీరు ఎక్కడ ఉండేవారు. ఈరోజు కాంగ్రెస్‌పై అడ్డగోలుగా మాట్లాడుతున్నారు' అంటూ కేటీఆర్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగంలో ఎంవోయూ, పెట్టుబడులపై ఆయన వివరణ ఇచ్చారు. సిఎం పదేపదే ఢిల్లీకి వెళుతున్నారని కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి తిప్పికొట్టారు. కేంద్రంతో కొట్లాడి అయినా నిధులు తెచ్చి, రాష్ట్రాన్ని బాగు చేస్తామని అన్నారు. ప్రధాన మంత్రిని కలవడంలో తప్పేముందని అన్నారు. గవర్నర్ ప్రసంగంపై ప్రతిపక్ష సభ్యులు సలహాలు ఇస్తారని ఆశించామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని.. దిల్లీకి ఎన్నిసార్లయినా వెళ్తామని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం దిల్లీ వెళ్లి ప్రధాని, కేంద్రమంత్రులను కలుస్తున్నామన్నారు. ప్రాంతీయ పార్టీగా ఉన్నప్పటికీ బీఆర్ఎస్ నేతలు ఎన్నోసార్లు దిల్లీకి చక్కర్లు కొట్టారని వ్యాఖ్యానించారు.

## మీ సాయం మాకక్కర లేదు..

వాషింగ్టన్,మార్చి17: హోర్ముజ్ జలసంధిలో ముడి చమురు రవాణాకు రక్షణగా యుద్ధ నౌకలను పంపించాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభ్యర్థనను పలు దేశాలు తిరస్కరించాయి. ఈ నేపథ్యంలో మంగళవారం మీడియా సమావేశంలో ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ విషయంలో తమకు ఎవరి సాయం అవసరం లేదని అన్నారు. 'మాకు ఎవరి అవసరమూ లేదు. అమెరికా శక్తిమంతమైన దేశం. మా మిలిటరీ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైనది' అని వ్యాఖ్యానించారు.యుద్ధ నౌకలను పంపించాలన్న ట్రంప్ అభ్యర్థనపై నాటో దేశాలు ఆచితూచి స్పందించిన విషయం తెలిసిందే. యుద్ధ నౌకలను పంపే విషయమై చర్చలు జరుగుతున్నాయని యూకే పేర్కొంది. జపాన్ కూడా దాదాపుగా ఇదే ప్రకటన చేసింది. తమకు యుద్ధ నౌకలను పంపే యోచనే లేదని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది. అసలు తమను ఈ విషయమై ఎవరూ సంప్రదించలేదని కూడా ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్ పేర్కొన్నారు. ఇక ట్రంప్ అభ్యర్థనను జర్మనీ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. యుద్ధం ప్రారంభించే ముందు అమెరికా గానీ ఇజ్రాయెల్ గానీ తమను సంప్రదించలేదని జర్మనీ ఛాన్సలర్ ఫ్రీడ్రిక్ మెర్జ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమకు కొన్ని చట్టపరమైన పరిమితులు ఉన్నాయని చెప్పారు. ఐక్యరాజ్య సమితి, ఐరోపా సమాఖ్య, నాటో నుంచి తమకు అనుమతులు లేవని చెప్పారు. ఇరాన్ విషయంలో నాటో దేశాల నుంచి తాను ఆశించిన స్పందన లేకపోవడంతో ట్రంప్ గతంలోనూ అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమిలో భాగమైనా కూడా వారు అమెరికాకు సాయం చేసేందుకు ముందుకు రావట్లేదని అన్నారు. సమిష్టి రక్షణ బాధ్యతను పట్టించుకోవట్లేదని విమర్శించారు. హోర్ముజ్ జలసంధిని పట్టించుకోకపోతే నాటో దేశాల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని కూడా హెచ్చరించారు. అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం తీవ్రమవుతుండటంతో చమురుపై ఆందోళనలు పెరుగుతున్నాయి. పర్షియన్ గల్ఫ్‌లో చమురు నౌకల రవాణాపై ఇరాన్ పట్టు సాధించడంతో ఇంధన భయాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో అక్కడికి యుద్ధ నౌకలను పంపాలంటూ ట్రంప్ ఇచ్చిన పిలుపును మిత్ర దేశాలతో పాటు చైనా తోసిపుచ్చాయి. నాటో కూటమి కూడా ముందుకురాలేదు. ఈ దేశాలు నౌకలను పంపినా, పంపకపోయినా అన్ని విషయాలను గుర్తుంచుకుంటామని ట్రంప్ బెదిరింపు ధోరణిలో మాట్లాడిన సంగతి తెలిసిందే. తన చైనా పర్యటననూ వాయిదా వేసుకుంటానని హెచ్చరించారు.

## రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయానికి బాటలు

హైదరాబాద్: జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నేడు సచివాలయ ప్రాంగణం నుండి నిర్వహించిన 'రైతు నేస్తం' వీడియో కాన్ఫరెన్స్ 86వ ఎపిసోడ్ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంపిక చేసిన రంగరెడ్డి జిల్లాకు చెందిన రైతులకు ప్రత్యేక 'ఫార్మర్ కిట్లను' అందజేసి రాష్ట్రవ్యాప్తంగా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రసాయన ఎరువులు, పురుగుమందుల మితిమీరిన వాడకం వల్ల మానవ ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, క్యాన్సర్ వంటి వ్యాధులు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు వాతావరణం కలుషితం అవుతున్న తరుణంలో, మన పూర్వీకులు ఆచరించిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులే రైతులకు, సమాజానికి క్షేమకరమని ఆయన నొక్కి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 489 క్లస్టర్లను గుర్తించి, ఒక్కో క్లస్టర్ నుండి 125 మంది చొప్పున మొత్తం 61,125 మంది రైతులను ఈ పథకం కోసం ఎంపిక చేశారు. వీరికి అవగాహన తో పాటుగా ఫార్మర్ కిట్లను అందజేశారు. 20, 21, 22 తేదీల్లో ప్రభుత్వం నిర్వహించనున్న 'రైతు మహోత్సవ' కార్యక్రమానికి రైతులు భారీగా తరలిరావాలని మంత్రి పిలుపునిచ్చారు. 50కి పైగా స్టాల్స్, శాస్త్రవేత్తలతో ముఖాముఖి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉంటుందని అన్నారు. 22న ముఖ్యమంత్రి చేతుల మీదుగా యాసంగి సీజన్ రైతు భరోసా నిధుల జమ కార్యక్రమం

# గీతంకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు అవార్డు

## స్థిరమైన మద్దతు, నిస్వార్థ నిబద్ధతకు గుర్తింపుగా అందజేసిన మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి




NTR MEMORIAL TRUST
Certificate of Appreciation
Awarded to
GITAM UNIVERSITY
In recognition of your generous contribution and steadfast support towards the NTR Memorial Trust. Your selfless commitment to our mission has played a vital role in bringing positive change to the lives of the underprivileged.
Your kindness and philanthropic spirit are depply appreciated which serve as an inspiration to our community.
DATE : 14th MARCH 2026
Smt. Nara Bhuvaneswari
Managing Trustee
NTR Memorial Trust

**పటాన్చెరు, మార్చి 17,ప్రభాత సూర్య :** మండలం లోని ఎన్టీఆర్ మెమెరియల్ ట్రస్టు చేపట్టిన కార్యక్రమాలకు హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అందిస్తున్న ఉదారమైన విరాళాలు, స్థిరమైన మద్దతుకు గుర్తింపుగా మంగళవారం ఒక జ్ఞాపికను, అవార్డును అందజేశారు. ఈ ప్రశంసా పత్రంలో గీతం యొక్క నిస్వార్థ నిబద్ధతను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, నిరుపేదల జీవితాలలో సానుకూల మార్పు తీసుకురావడంలో దాని ప్రయత్నాలు కీలక పాత్ర పోషించాయని, విస్తృత సమాజానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పురస్కారాన్ని ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి చేతుల మీదుగా గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మకు అందజేశారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత నాలుగేళ్లగా గీతంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాలను చురుకుగా నిర్వహిస్తున్నారు. రక్తదానం యొక్క ప్రాణరక్షక ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, విద్యార్థులలో కరుణ, సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తిని పెంపొందిస్తున్నారు. ప్రాణాలను కాపాడటంలో సహాయపడి, ఇతరులను కూడా ఇటువంటి గొప్ప కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించే విద్యార్థుల ఉదారతను, నిస్వార్థ సహకారాన్ని నిర్వాహకులు ప్రశంసించడంతో ఈ కార్యక్రమానికి విస్తృత ప్రశంసలు లభించాయి. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, గీతం డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు తదితరులు ఈ అవార్డును అందుకోవడంపై హర్షాతిరేకాలు వ్యక్తపరిచారు. ఇటువంటి ప్రభావవంతమైన సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించడానికి తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

# ఆలేరు ఉన్న సమస్యలను పరిష్కరించాలని అఖిలపక్ష కమిటీ డిమాండ్..



**ఆలేరు మార్చి 17 ప్రభాత సూర్య:** ఆలేరు పట్టణంలో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణ అభివృద్ధి మరియు ఆలేరులో ఉండే ప్రధాన సమస్యల పరిష్కారం కోసం స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ బీజని బాలమణి భాస్కర్ కి మరియు మున్సిపాలిటీ మేనేజర్ జగన్ కి అనేక సమస్యల పైన వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ఆలేరు పట్టణంలో ఉండే ప్రధాన సమస్యలు కొలనుపాక రోడ్డుపై ఉన్న మున్సిపల్ కార్యాలయ బిల్డింగ్ నిర్మాణం మరియు మెయిన్ రోడ్ పై మున్సిపల్ మడిగెల నిర్మాణము, ఆలేరులో చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ,ఆలేరులో ముఖ్యమైన ప్రాంతాల్లో స్మశాన వాటికలు నిర్మాణం, మరియు మెయిన్ రోడ్ పై డివైడర్ల నిర్మాణం ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ తో సమావేశమై ఆలేరు అభివృద్ధి కోసం ప్రధాన సమస్యల మీద చర్చించారు. దీనిమీద చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్ సానుకూలంగా స్పందించి సమస్యలకు కృషి చేస్తానని తెలిపారని చెప్పారు. అలాగే ఆలేరు పట్టణ అభివృద్ధి కొరకు అఖిలపక్ష కమిటీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం, కోకన్వీనర్ చెక్క వెంకటేష్, మొరిగాడి చంద్ర శేఖర్, వడ్డేమాన్ నరేందర్, పుట్ట మల్లేష్ గౌడ్,కంతుల శంకర్, కెమిడీ ఉప్పలయ్య, జూకంటి పౌల్, సముద్రాల సత్యం ,బాంబే రవి, యెలగల కుమారస్వామి, మంచన మల్లేశం, నమిలే అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు ఆపన్నహస్తం

## ముఖ్యమంత్రి సహాయనిది

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.**

**రెండు లక్షల 90 వేల రూపాయల విలువైన ఎల్ఓసిల పంపిణీ**

పటాన్చెరు, మార్చి 17,ప్రభాత సూర్య : మండలంలోని ఆపత్కాల సమయంలో నిరుపేదలకు ఆపన్న హస్తం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని నర్రగూడ, బీరంగూడ డివిజన్ పరిధిలోని భ్రమరాంబికనగర్ కాలనీలకు చెందిన ఆలకుంట సాయి కుమార్, బూస ప్రసన్నలు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన చికిత్స కోసం ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి మంజూరైన రెండు లక్షల 90 వేల రూపాయల విలువైన ఎల్ఓసి పత్రాలను మంగళవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మల్లేష్ యాదవ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# పటాన్చెరు మార్కెట్ కమిటీ నూతన పాలక మండలికి ఘన సన్మానం

## రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి: మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలరాజు



**పటాన్చెరు, మార్చి 17: ప్రభాత సూర్య :** నియోజకవర్గ మార్కెట్ కమిటీ నూతన పాలక మండలికి మర్యాదపూర్వక సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శివానందం, వైస్ చైర్మన్ రాజశేఖర్ డైరెక్టర్ లు హమీద్,సందీప్ లను మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలరాజు మరియు చిన్న ముదిరాజ్,సందీప్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బాలరాజు మాట్లాడుతూ.. నూతన పాలక మండలి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా రైతులకు మార్కెట్ యార్డులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. మార్కెట్ కార్యకలాపా ల్లో పారదర్శకతను పాటిస్తూ, రైతులకు గిట్టుబాటు ధర దక్కేలా కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలోని రైతుల అవసరాలకు అనుగుణంగా మార్కెట్ కమిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆవంచలో ముస్లింలకు ఈద్ ఇక తోఫా ( కానుకలు) అందజేత




**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి 17:** రంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో పేద ముస్లిం లకు ఈద్ క తోఫా కానుకలను అందజేశారు. గ్రామ మాజీ సర్పంచ్ రాజుపేట కరుణాకర్ ఆధ్వర్యంలో రంజాన్ఈద్ ముబారక్ లో భాగంగా ఈద్ క తోఫా కానుక లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు 30 రోజులుగా కఠిన ఉపవాస దీక్షతో అల్లాను తలచి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పూజలు నిర్వహిస్తారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ముస్లిం సోదరులు ఈ పండుగను ఘనంగా జరుపుకోవాలని, అలాగే అల్లా అన్ని వర్గాల ప్రజలను దీవించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజిపేట కర్ణాకర్, ఉప సర్పంచ్ చిగురి కిష్టయ్య, వార్డు సభ్యులు కరీముద్దీన్, సాలం, చావుస్, మజీద్ ఇమామ్, ముక్తార అహ్మద్, మొహమ్మద్ ఫకీర్, మరియు ముస్లిం మహిళలు ఉన్నారు.

# సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శిగా ఏర్పుల యాదయ్య ఎన్నిక



**మర్రిగూడ మార్చి 17 ప్రభాత సూర్య :** మార్చి 14, 15 తేదీలలో జరిగిన సిఐటియు 13వ మహాసభలో ఏర్పుల యాదయ్యను జిల్లా సహాయ కార్యదర్శిగా రెండవసారి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మిక వర్గ నాయకుడిగా తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తానని తెలిపారు. కార్మికులను ఐక్యం చేసి వారి సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ముందుండి పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు కార్మికులు, రైతులు, శ్రామిక మహిళలను చైతన్యం చేసి ప్రజా ఉద్యమాలను చేపడతామని పేర్కొన్నారు. గతంలో కార్మికులు చేసిన త్యాగాల ఫలితంగా వచ్చిన కార్మిక సంక్షేమ చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ద్వారా బలహీనపరుస్తోందని విమర్శించారు. ఈ చట్టాల రద్దు కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం చేస్తామని అన్నారు. కార్మిక వర్గ రాజ్యం సాధన కోసం పోరాటాలను మరింత ఉద్ధృతం చేస్తామని తెలిపారు. ఈ రెండవసారి ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి మరియు కార్మిక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

# లింగాపూర్‌లో కోతుల బెడద గ్రామ సర్పంచ్ విన్నుతా ప్రయత్నం




**పెగడపల్లి ,(ప్రభాత సూర్య మార్చి17):** పెగడపల్లి మండలం లింగాపూర్ గ్రామంలో రోజురోజుకు ఎక్కువ ఇండ్లలో పంట పొలాలను కోతులు పాడు చేస్తుండగా గ్రామ సర్పంచ్ కాసేట్టి వీరేశం ఎలుగుబం టి పోలిన డ్రెస్లను తెప్పించి గ్రామపంచాయతీ సిబ్బందికి వేసి వారు గ్రామంలో వాడవాడ తిరుగుతుండగా వారిని చూసి కోతులు పారిపోవడం జరుగుతుంది గ్రామంలో ఎక్కడైనా కోతులు కనిపించిన ఫోన్ కాల్ ద్వారా గాని గ్రామపంచాయతీ సిబ్బందికి తెలియజేసిన వారు వచ్చి కోతులను బెదరగొట్టడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ కాసేట్టి వీరేశం తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు పాలకవర్గం గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# అన్ని వర్గాల ప్రజలు సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలి





**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి17:** సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సోదర భావంతో కలిసి ఉండాలని హత్నూర గ్రామ సర్పంచ్ నల్లొల్ల ఎల్లయ్య పేర్కొన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రమైన హత్నూర గ్రామంలోని ఈద్గా వద్ద పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ముస్లిం మైనార్టీ సోదరులు అత్యంత పవిత్రమైన పండుగగా భావించే ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ప్రార్థన కోసం ఈద్గా వద్ద వెళ్లేందుకు వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రహదారి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మన సాంస్కృతి కలయిక ప్రతిబింబించే విధంగా గంగా, జమునా, తహెజీబ్ లా మనమందరం కలిసిమెలిసి ఉండాలని ఆయన అన్నారు. రంజాన్ పవిత్ర మాసం సమరస్యానికి సోదర భావానికి త్యాగానికి ప్రతికగా నిలుస్తుందని ముస్లిం మైనార్టీ సోదర సోదరీమణులు అత్యంత భక్తిశ్రద్ధలతో 30 రోజులపాటు కఠిన ఉపవాస దీక్షలు( రోజా) పాటిస్తూ దాన ధర్మాలు చేస్తూ ఆత్మీయతతో ఇఫ్తార్ విందులను అందరితో కలిసి జరుపుకోవడం ద్వారా సమాజంలో శాంతి సమైక్యతను చాటుతారని కొనియాడారు. ముస్లింలు ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులో అన్ని మతాలవారు పాల్గొనడం కలిసి ఉపవాస దీక్ష విరమించడం సామరస్యానికి నిదర్శనమని అన్నారు. కుల, మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా మనమందరం కలిసి మెలిసి ఉంటూ మన గ్రామ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా తేదీ19. గురువారం లక్ష్మీ నరసింహ స్వామి జాతర ఉత్సవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయానికి వెళ్లే మార్గంలో ముందస్తుగా పిచ్చి మొక్కలను తొలగించడం జరిగిందని గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ మేరాజ్. వార్డు సభ్యులు నాగేష్. నాయకులు. నీరుడు నర్సింలు. అవేస్. షరీఫ్. పండుగ శేఖర్. కృష్ణ. కొండగళ్ల రవి. నల్లొల్ల కృష్ణ. మాలయ్య. తదితరులు ఉన్నారు.

# ఉగాది పర్వదిన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్..

## చైతన్య నగర్ హనుమాన్ దేవాలయంలో పంచాంగ శ్రవణం

### ఉగాది వేడుకలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి



**పటాన్చెరు, మార్చి 17,ప్రభాత సూర్య :** మండలం లోని తెలుగు ప్రజల నూతన సంవత్సర ఆరంభం, తొలి పండుగ ఉగాది పర్వదినం పురస్కరించుకొని మార్చి 19వ తేదీన. పటాన్చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ హనుమాన్ దేవాలయంలో ఉగాది పర్వదిన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.మంగళవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఉగాది పర్వదినం సందర్భంగా పటాన్చెరువు పట్టణంలోని చైతన్య నగర్ హనుమాన్ దేవాలయంలో గ్రామపుర ప్రముఖుల సమక్షంలో ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం 6 గంటలకు హనుమాన్ దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, కుంకుమ, సింధూర అర్చనం, నూతన వస్త్రాలంకరణ వేడుకలు నిర్వహించడం తోపాటు.. సాయంత్రం ఐదు గంటలకు శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగ పట్టణం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని ప్రజలందరూ భారీ సంఖ్యలో హాజరై పర్వదిన వేడుకలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు బాయికాడి విజయ్ కుమార్, సభ్యులు వంగారి అశోక్, చంద్రశేఖర్, గోలి మల్లేష్, మల్లేష్ యాదవ్, గుండమల్ల రాజు, రమేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆశా వర్కర్ల నిరసన

### రెండు నెలలుగా జీతాలు రాలేదంటూ ఆశాల ఆవేదన



**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చ్17:** మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం రెడ్డి పల్లి ఆరోగ్య కేంద్రం ఎదుట మంగళవారం ఆశా వర్కర్లు ధర్నా,నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు నెలలుగా ఆశా వర్కర్లకు జీతాలు రావడంలేదం టూ ఆశా కార్యకర్తలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు .వెంటనే తమకు రావాల్సిన రెండునెలల జీతాలను ప్రభుత్వం విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.20 సంవత్సరాలుగా ఆశాలు చేస్తున్నటువంటి ప్రజా ఆరోగ్య సేవలు అందించి ప్రజలకు అందుబాటులో ఉంటున్నామన్నారు.ప్రభుత్వాలు ఎన్ని మారినా ఆషా ల జీవితాలు మాత్రం మారలేదన్నారు.కరోనా లాంటి కష్టకాలంలో కూడా ప్రజలకు ఆరోగ్య రక్షకులుగా వారికి సేవలు చేసి ఆషా ల వృత్తికే వన్నె తెచ్చామన్నారు.కానీ ప్రభుత్వాలు మాత్రం తమపై ఏమాత్రం కనికరం చూపడంలేదంటూ పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముందుండి పనిచేస్తున్నామన్నారు.అయినప్పటికీ తమకు కనీస వేతనాలు అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ తమను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు .రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆషా కార్యకర్తల జీవితాలు మారుతాయి అనుకున్న ,ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లువ్యవహరిస్తుంద న్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చిన విధంగా 18,000 వేల రూపాయల కనీస వేతనం అమలు చేయాలని,అదేవిధంగా ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈ ఎస్ ఐ,పి ఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు బి.లత, డి.మంజుల,జ్యోతి,నందిగామ సంధ్య,వెంకట్ లక్ష్మి,ఎండి, ఫర్జానా, రాణి, జీ,జ్యోతి, రేఖ తదితరులు పాల్గొన్నారు.

## విశారదన్ మహారాజ్ ని వెంటనే విడుదల చేయాలి




**మిర్యాలగూడ, మార్చి 17:-( ప్రభాత సూర్య):** ఎస్సీ ఎస్టీ జేఏసీ ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ అక్రమ అరెస్టును ఖండిస్తూ విశారదన్ మహారాజ్ గారిని వెంటనే విడుదల చేయాలనీ మంగళవారం మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో బిసి జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా జేఏసీ కో కన్వీనర్ వజ్రగిరి అంజయ్య మాట్లాడుతూ బిసి, ఎస్సీ, ఎస్టి ప్రజల ఏకైక గొంతుక విశారదన్ మహారాజ్ ని వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్ర బంద్ కు పిలుపునిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ కో కన్వీనర్ సయ్యద్ ఫరూక్, బీసీ జేఏసీ నాయకురాలు బంటు పద్మ, జానకమ్మ, జిల్లా నాయకులు వెంకటేష్, రాజశేఖర్, మండల అధ్యక్షులు సైదులు, నవీన్, శివన్, మండల నాయకులు లక్ష్మణ్, కళ్యాణ్, కోటేష్, నరేష్, అనిల్, మహేష్, నాగార్జున,హరి కృష్ణ, మల్లికార్జున్, నాగయ్య గౌడ్, శివ నాయక్ పాల్గొన్నారు



## క్రీడా పాఠశాలల ఎంపికలను ప్రారంభించిన ఆలేరు వీజూా ఎర్ర లక్ష్మి...

**ఆలేరు మార్చి 17 ప్రభాత సూర్య :** ఆలేరు మండలంకు సంబంధించి క్రీడా పాఠశాలల ఎంపికలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం రోజున నిర్వహించారు. ఈ క్రీడా ఎంపికలను ఆలేరు ఎంఈఓ ఎర్ర లక్ష్మి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుని విద్యార్థులు క్రీడా పాఠశాలలో ప్రవేశం పొంది జాతీయస్థాయి క్రీడాకారులుగా తయారు కావాలని కోరారు. మండలంలో నుండి 42 మంది బాల బాలిక లు ఎంపికల లో పాల్గొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దాసరి మంజుల, వ్యాయామ ఉపాధ్యాయులు గడసంతల మధుసూదన్, మాదాని జోసెఫ్, కవిత, రీటా, వసంత కుమారి, నాగలక్ష్మి, పూల నాగయ్య ,చిట్టిబాబు, తిరుపతిరెడ్డి ,దశమంత రెడ్డి ,సుదర్శన్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం....

**మాదాపూర్ ప్రభాత సూర్య:** మాదాపూర్ డివిజన్ లోని హరిజన బస్తీ లో ఈరాన్ వీరయ్య, యాదయ్య, నివాసం వద్దఏర్పాటు చేసిన ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి మాదాపూర్ డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ ని ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కృష్ణ, సుధాకర్, కుమార్, నరేష్ పెద్ద నరేష్, కే.కృష్ణ, లక్ష్మణ్,నరేంద్ర రెడ్డి,మరియు బస్తి వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## ఎదులాపురం మున్సిపాలిటీలో రంజాన్ తోఫా పంపిణీ చేసిన మార్కెట్ చైర్మన్ హరినాథ్ బాబు

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముస్లిం సోదరీ సోదరీమణులకు రంజాన్ పండుగ సందర్భంగా బట్టలు కిట్లు రంజాన్ తోఫా పంపిణీ మరియు ఇఫ్తార్ ఇందు ఎదులాపురం మున్సిపాలిటీ 8వ వార్డులో మజీద్ ఏ ఫాతిమా ఇందిరమ్మ కాలనీ ఫేస్ -1 లో ముఖ్య అతిథులుగా మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు 8వ వార్డు కౌన్సిలర్ సంఘాని సుశీల 13 వార్డు కౌన్సిలర్ బైరు కోటేశ్వరరావు 9వ వార్డు కౌన్సిలర్ కందుకూరి వెంకటనారాయణ సంఘాని వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న నాయుడు పాలేరు రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఇంచార్జ్ షేక్ నజీరుద్దీన్ మజీద్ అధ్యక్షులు షేక్ రషీద్ షేక్ హుస్సేన్ షేక్ ముబారక్ షేక్ ముక్రం షేక్ బాబా కాలనీవాసులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## బిసి హాస్టల్ స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలి.....

### గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ సంక్షేమ సంఘం డిమాండ్..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** గోపినగర్ లోని శేరిలింగంపల్లి మండల బిసి బాలుర వసతి గృహం స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలని గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్, శేరిలింగంపల్లి మండల తహసిల్దార్ మహిపాల్ రెడ్డి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, రంగారెడ్డి జిల్లా బిసి డెవలప్మెంట్ అధికారి డిప్యూటీ డైరెక్టర్ కేశురాంలతో పాటు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లకు వినతి పత్రాలు అందజేశారు. వసతి గృహం ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్న ప్రహరి నిర్మాణం చేపట్టడం లేదని సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహానికి రక్షణ లేకపోవడంతో ప్రాంగణం కబ్జాలకు గురవుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బాలుర వసతి గృహం స్థలాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ బస్తీల వాసులు పాల్గొన్నారు.


## అరెస్టులతో ఉద్యమాలను ఆపగలరా!ఆపలేరు



**తుర్కపల్లి, మార్చి 17 ప్రభాతవార్త :** అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ అన్నారు. మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునివ్వడంతో గ్రామపంచాయతీ కార్మికుల గౌరవాధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ ను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మిక సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## 20న జరిగే క్రికెట్ టోర్నమెంట్ కి జగదీశ్వర్ గౌడ్ ని ఆహ్వానించిన యలమంచి ఉదయ్ కిరణ్...

శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు ఏ.రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తూ, రాష్ట్ర బడ్జెట్లో క్రీడా రంగానికి ప్రత్యేక నిధులు కేటాయించడం అభినందనీయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు.ఈ నెల 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు మియాపూర్ మెట్రో గ్రౌండ్లో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా, స్థానిక యువ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో జగదీశ్వర్ గౌడ్ ని ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో యలమంచి ఉదయ్ కిరణ్ , నాని, అశోక్, గిరి, రత్నాచారి, నందు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా




**భువనగిరి, మార్చి 17(ప్రభాత సూర్య ):** తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అన్నింటినీ అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేసినారు.మంగళవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ హాజరై మాట్లాడుతూ ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక వాగ్దానాలు ప్రకటించి అమలు మాత్రం చేయడం లేదని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు తప్ప పెన్షన్ల పెంపు, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళలకు నెలకు 2500 రూపాయలు, నిరుద్యోగ భృతి, దళితులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బంద్ పథకం, పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ, రైతు భరోసా లాంటివి ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని అన్నారు. పాలకులు ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టడానికి హామీలను ఇచ్చి గెలిచిన తర్వాత అమలు మాత్రం చేయడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ఈ బడ్జెట్ సమావేశాల్లో హామీల అమలుకు తగిన నిధులు కేటాయించి వాటన్నింటినీ అమలు చేయాలని లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలను, పోరాటాలను కొనసాగిస్తామని నర్సింహ ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు మోట ఎల్లయ్య, కొండపురం యాదగిరి, మధ్యపురం బాల్ నర్సింహ, జిట్ట అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## సందర్శకులను ఆకట్టుకుంటున్న గాంధీ శిల్ప బజార్ మరియు నృత్య ప్రదర్శన....

**మాదాపూర్ ప్రభాత సూర్య :** శిల్పారామం మాదాపూర్ లో నిర్వహిస్తున్న గాంధీ శిల్ప బజార్ హస్తకళా ఉత్సవం ని డెవలప్మెంట్ కమీషనర్ హ్యాండీక్రాఫ్ట్స్ , మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ వారి సంయుక్త నిర్వహణ లో మార్చ్ 21ర్ వరకు సందర్శకులకు అందుబాటులో నిర్వాహకులు ఈ సందర్భంగా తెలిపారు. భారతదేశం లోని వివిధ రాష్ట్రాల నుండి హస్తకళాకారులు విచ్చేశారు . సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మంగళవారం నాడు భాగానాగ్ శ్రీ బాలాజీ శిశయ్ బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మూషిక వాహన, బ్రహ్మాంజలి, రామాయణ శబ్దం, ఝమ్ ఝమ్ తనను, లింగాష్టకం, భావములోన, అలరులు కురియగా, కృష్ణ దరువు, నర్తన గణపతిమ్, దుర్గాష్టకం, మరకత మణిమయ , ఆనంద తాండవం, శివ తాండవస్తోత్రం, దశావతార శబ్దం అంశాలను నిహారిక, దివ్య, మధులిక, లౌక్య, ఐర, కావ్య, హాస్య, ధన్వి, చార్విని, ఈశిత, లతికా, కైవ, వర్షిణి, వైష్ణవి, ఉత్పల, దీప్త మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



## ప్రకృతి వ్యవసాయ పద్ధతి పై రైతులకు అవగాహన



**మిర్యాలగూడ మార్చి 17:-( ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ మండలం రైతులకు మిర్యాలగూడ రైతు వేదికలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కింద ప్రకృతి వ్యవసాయం చేపడుతున్న రైతులకు రైతు నేస్తం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు ధీరావత్ సైదానాయక్ మాట్లాడుతూ సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం ద్వారా కలిగే లాభాలు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రసాయన ఎరువుల వినియోగం తగ్గి భూసారం మెరుగుపడటంతో పాటు రైతుల ఉత్పత్తి ఖర్చు తగ్గి ఆదాయం పెరగడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా రైతులకు భూసార పరీక్ష కార్డులు పంపిణీ చేశారు. రైతు ఎర్రమాద వెంకటరెడ్డి సేంద్రియ వ్యవసాయం చేస్తున్న అనుభవాలను, లాభాలను ఎదుర్కొన్న సమస్యలను ఇతర రైతులతో పంచుకున్నారు. కార్యక్రమంలో బండ రాఘవ రెడ్డి, సంద్రాల వెంకన్న అప్పనబోన వెంకటయ్య, రంగా రావు, ఏఈవోలు మాలావత్ రమేష్, షఫీ, అఫ్రీన్, జ్యోతి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, కృషి సఖీలు, సేంద్రియ వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులను సన్మానించిన సర్పంచ్




**తుర్కపల్లి, మార్చి 17ప్రభాతసూర్య:** తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామపంచాయతీ కార్మికులను సర్పంచ్ తునికి లక్ష్మీరాంరెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రతిరోజు పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమై గ్రామానికి సేవలను అందిస్తున్న కార్మికులను సన్మానించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తాటికొండ నర్సింహులు యాదవ్ , వార్డు సభ్యులు కనకరాజు యాదవ్ ,నాగరాజు,నల్ల మహేష్ తదితర వార్డు సభ్యులు,గ్రామపంచాయతీ సెక్రటరీ రాము నాయక్,గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

## బాలింగ్ గౌతమ్ గౌడ్ అధ్వర్యంలో ఇఫ్తార్ విందు..

### పాల్గొన్న పి ఎ సి చైర్మన్ అరికెపూడి గాంధీ ..



**హాఫిజ్ పేట్ ప్రభాత సూర్య :** రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని హఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని హఫీజ్పెట్ లో సీనియర్ నాయకులు గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దటైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన “గంగా జమునా తెహజీబ్” మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని గాంధీ అభిలషించారు. రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని , ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగినది అని , ముస్లింల అభివృద్ధికి ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని ,పేద ముస్లిం కుటుంబాలకు పండుగ రోజున వెలితి లేకుండా, వారికీ ఎటువంటి లోటులేకుండా పండుగను సంతోషకరంగా జరుపుకోవాలని చెప్పడం జరిగినది. రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మసీదులకు ఈదుగలకు అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయించడం, పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని , ఆదేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు , కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం

**పెగడపల్లి మార్చి 17 ప్రభాత సూర్య:** పెగడపల్లి మండలం ఐతుపెల్లి గ్రామపంచాయతీ కార్మికులను సర్పంచ్ సన్మానించారు వారికి నిత్యావసర సరుకులు అందించారు కార్యక్రమములో గ్రామ పంచాయతీ సెక్రెటరీ మంజుల ఉప సర్పంచ్ గోలి సంజీవరెడ్డి జిపిఓ నరేందర్ వార్డు సభ్యులు జితేందర్ గౌడ్ హసీనా రజాక్ పద్మ సాగర్ రమ గంగాధర్ కార్యక్రమంలో పాల్గొన్నారు



## మేరీ మాత విగ్రహాన్ని తొలగించిన నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలి

**జిల్లాలో మతాల మధ్యన చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్న వారిని గుర్తించి కఠినమైన చర్యలను తీసుకోవాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ డిమాండ్**



**భువనగిరి, మార్చి 17(ప్రభాత సూర్య ):** భువనగిరి మండల పరిధిలోని జమ్మాపురం గ్రామంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న మేరీ మాత విగ్రహంపై దాడి చేసి, విగ్రహాన్ని తొలగించి, కింద పడేసి అవమానపరిచిన నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మతసామరస్యంతో అందరు కలిసిమెలిసి ఉంటున్న యాదాద్రి భువనగిరి జిల్లాలో మతాల మధ్యన చిచ్చు పెట్టి మత సామరస్యాన్ని దెబ్బ తీయాలని ప్రయత్నం చేస్తున్న మతోన్మాద దుండగులను గుర్తించి వారిపై కఠినమైన చర్యలను తీసుకోవాలి పోలీసు యంత్రాంగానికి సూచించినారు. మంగళవారం భువనగిరి మండల పరిధిలోని జమ్మాపురం గ్రామంలో సోమవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు మేరీ మాత విగ్రహంపై దాడి చేయడాన్ని ఖండిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా, మండల నాయకత్వం, గ్రామ ప్రజలతో కలిసి విగ్రహాన్ని జహంగీర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం భారతదేశంలో నివసిస్తున్న ప్రతి వ్యక్తి తమకు నచ్చిన మతాన్ని స్వీకరించి జీవించడానికి అవకాశం, హక్కు ఉన్నదని తెలిపారు. కానీ కొంతమంది మత ఉన్మాదులు దేశంలో మత ఘర్షణలు సృష్టించడానికి నిరంతరం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రధానంగా దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీ లైన ముస్లింలపైన, క్రైస్తవులపైన వారి యొక్క ఆరాధన కేంద్రాల పైన దాడులు, దౌర్జన్యాలు కొనసాగిస్తున్నారని విమర్శించారు. క్రైస్తవ మతంలో అత్యంత భక్తితో కొలువబడే మేరీ మాత విగ్రహాన్ని ధ్వంసం చేయడానికి దుండగులు ప్రయత్నించి మేరీమాత విగ్రహాన్ని కింద పడేయడం దుర్మార్గమైన చర్యని అన్నారు. ఇప్పటికే జమ్మాపురం గ్రామంలో ఉన్న మేరీ మాత విగ్రహంపై రెండుసార్లు దాడి చేయడం హేయమైన చర్యని దీనిని ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని వారు కోరారు. ఈ మధ్యకాలంలో బొమ్మలరామారం పరిధిలోని జలాల్ పూర్ గ్రామంలో కూడా మసీదుపై దాడి చేసి ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ ను మరియు మైకులను ఇతర వస్తువులను కూడా ధ్వంసం చేశారని తెలిపారు. మతసామరస్యానికి కేంద్రంగా ఉన్న భువనగిరి జిల్లాలో కొంతమంది మతోన్మాదులు, ఆకతాయిలు ఉద్దేశపూర్వకంగా మతాల మధ్య చిచ్చు పెడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, పోలీసు యంత్రాంగం మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పూర్తిస్థాయి విచారణ జరిపి, నిందితులను గుర్తించి కఠినమైన చర్యలు తీసుకోవాలని జహంగీర్ డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, సిపిఎం మండల కార్యదర్శి, చీమల కొండూరు గ్రామ సర్పంచ్ పల్లెర్ల అంజయ్య, జమ్మాపురం గ్రామం సర్పంచ్ చిన్నబత్తిని లూర్దయ్య, తోగడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్నబత్తిని బాలరాజు, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, కొండమడుగు నాగమణి, గ్రామ ఉప సర్పంచ్ విజయరాణి, ప్రజలు సరూప రాణి, సునీత, సుందరి, మరియమ్మ, జోసెఫ్, అంతోని, జార్జ్, చిన్నయ్య, ప్రసాద్, సిస్టర్ జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.



## బునాదిపురం లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

### సర్పంచ్ వజగౌని విజయ్ గౌడ్



**పెబ్బేరు. మార్చి సభాత సూర్య :** పెబ్బేరు మండలం బునియాదిపురం గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకొని గ్రామ యువకుల ఆధ్వర్యంలో బునియాదిపురం ప్రీమియర్ లీగ్ బిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను సర్పంచ్ వజగౌని విజయ్ గౌడ్. టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం రాములు పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెబ్బేరు మండల ఎస్సై యుగేందర్ రెడ్డి హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ వజగౌని విజయ్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామ యువత క్రీడలపై ఆసక్తి చూపడం ఆనందదాయకమని తెలిపారు. క్రీడలు యువతలో ఆరోగ్యం, క్రమశిక్షణ, ఐక్యత మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామ యువత భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ చూపించి గ్రామానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ యువకులకు ఎల్లప్పుడూ తన వంతు సహాయం ఉంటుందని పేర్కొన్నారు. ఎస్సై యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల ద్వారా ఆరోగ్యంగా ఎదగాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు స్నేహభావం, జట్టు భావనను పెంపొందిస్తాయని చెప్పారు. గ్రామ యువకులు ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆయన తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో శ్రీరామ్ వారియర్స్ మురళీధర్ యాదవ్ సాత్విక్ స్ట్రైకర్స్ పాటిమౌని ఆంజనేయులు, ఫ్రెండ్స్ హిట్టర్స్ బీచుపల్లి హరికృష్ణ మణికంఠ రైడర్స్ తరుణ్ మూర్తి జట్లను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వనం సహదేవుడు, మారమోని రమేష్, బొగ్గుల భరత్, గుడిసె అలీమా బాబు, వనం ఏసన్న, మేకల ఎల్లస్వామి, వనం నాగరాజు, కోరే రఘు, మధు గాని భీముడు, కర్ణాకర్ గౌడ్, గుడిసె రవి, గుడిసె కురుమన్న మల్లేష్ యాదవ్. మరియు ఉపాధ్యాయులు దుర్గ ప్రసాద్ అలాగే గ్రామ యువకులు, క్రీడాభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి, లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, మార్చి 17(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక, ఆరోగ్యకరమైన ప్రారంభాలు - ఆశాజనక భవిష్యత్తులు కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి డిఎంహెచ్ఓ యశోద మేడం తో కలిసి ప్రారంభించారు. అనంతరం హాస్పిటల్లో వివిధ భాగాలను సందర్శించి హాస్పిటల్లో మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా సర్పంచ్ అన్నారు. అనంతరం సర్పంచ్ ని మండల వైద్యాధికారి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రవీనా, డాక్టర్ జోష్నా, వార్డ్ మెంబర్లు పందుల యాదగిరి గౌడ్, కట్ల వనజ భాస్కరాచారి గార్లు , క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, గ్రామపంచాయతీ కారోబార్ పున్నం యాదగిరి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు స్వచ్ఛమైన పరిపాలన సేవలందించాలి

- చౌటుప్పల్ ను నూతన పాలకవర్గం అభివృద్ధి చేసి చూపించాలి
- పదవి బాధ్యతలు స్వీకరించిన చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్
- లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ...
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి





**చౌటుప్పల్,మార్చ్ 17, ప్రభాత సూర్య :** మహిళ అంటే ఆదిపరాశక్తి అని చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఎన్నికైన మహిళా కౌన్సిలర్లు ఈ ఐదు సంవత్సరాల్లో చౌటుప్పల్ లో ఎటువంటి సమస్య లేకుండా చౌటుప్పల్ ను అభివృద్ధి చేయాలని కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్ లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ మొగదాల పావని రమేష్ బాధ్యతల స్వీకరణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులకు నూతన పాలకవర్గం సభ్యులు, పండితులు వేదమంత్రాలతో, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలోని ఛాంబర్ లో చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ ను ఎమ్మెల్యే కోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు కుర్చీలో కూర్చోబెట్టి సన్మానించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి లక్ష్మి రాజ గోపాల్ రెడ్డి అందరిని అభినందిస్తూ ఎన్నికల సమయంలో రాజగోపాల్ రెడ్డి పడిన కష్టాన్ని వివరిస్తూ... చౌటుప్పల్ మున్సిపాలిటీలో చాలామంది మహిళలు గెలిచారని మహిళా అంటే ఆదిపరాశక్తి అని అత్యంత శక్తివంతురాలని ఆశక్తితో ఈ ఐదు సంవత్సరాలలో చౌటుప్పల్ మున్సిపాలిటీ లో వున్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేసి చూపించాలన్నారు. వేలమంది పోటీపడితే మీకు మాత్రమే దేవుడు అవకాశాన్ని కల్పించాడని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క కౌన్సిలర్ సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ...వేసవి ముంచుకొస్తున్న తరుణంలో చౌటుప్పల్ పట్టణంలో తాగునీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని పాలకవర్గానికి సూచించారు. ప్రజలకు స్వచ్ఛమైన పరిపాలన సేవలను అందిస్తూ వారి అభిమానాన్ని గెలుచుకోవాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో 46 మంది లబ్ధిదారులకు 46 లక్షల 5336 రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ముగుదాల పావని రమేష్ గౌడ్, ఆర్డీవో వి శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,మున్సిపల్ నూతన పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,బొబ్బిళ్ల మురళి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయాలి

### సిపిఎం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**మిర్యాలగూడ మార్చి ( ప్రభాత సూర్య):** ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, కొన్నింటిని మాత్రం అమలు చేసి మిగిలినవి గాలికి వదిలేయటాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టరేట్ ముందు మంగళవారం ధర్నా చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయం నుండి బైక్ ర్యాలీగా సాగర్ రోడ్డు మీదుగా పట్టణ సమస్యలపై నినాదాలు చేస్తూ సబ్ కలెక్టరేట్ కు చేరారు. కార్యాలయం ముందు సిపిఎం కార్యకర్తలు స్థానిక సమస్యలను పరిష్కారం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ రోజురోజుకు పట్టణం విస్తరిస్తుందని దానికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు కూడా కల్పించకపోవడం




విచారకరమన్నారు. పేద ప్రజలు నిరుద్యోగులు రైతులు కార్మికులు వ్యవసాయ కార్మికులు మహిళలు ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల కోసం ఎదురుచూస్తున్నారని వారు అన్నారు. రైతు భరోసా రుణమాఫీ నూతన పెన్షన్లు ఇందిరమ్మ ఇల్లు, ఇళ్ల స్థలాలు ప్రభుత్వం అందిస్తుందని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని వారి కోరికను తీర్చకుండా ప్రభుత్వం వారి జీవితాలతో చలగాటమాడుతుందన్నారు. ఫ్లై ఓవర్ల నిర్మాణం కొరకు బైపాస్ రోడ్డు వద్ద శంకుస్థాపన చేశారని నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వాసుపత్రిలో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని ఆరోగ్యశ్రీని వర్తింపజేయాలని ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అదేవిధంగా యూరియపై యాప్ ను పెట్టడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని దాని వెంటనే తొలగించాలని కోరారు. ఒన్ టౌన్ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ పట్నంలోని తాళ్లగడ్డ ఈదుల గూడా స్మశాన వాటికలో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా పట్టణంలో నివాస గృహాలపై నుండి వెళు_న్న హై టెన్షన్ కరెంటు తీగలను తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టరేట్ లో వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి ఎం.రవినాయక్, నూకల జగదీష్ చంద్ర, వెంకటరెడ్డి, గోవింద్రెడ్డి అరుణ, గోవర్ధన పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి బీసీలంటే చిన్న చూపు ఆయన తీరు మార్చుకోవాలి

### మండిపడుతున్న బీసీ వర్గాలు

### అగ్రకులానికి చెందిన వారు టిపిసిసిగా ఉంటేనే వంద సీట్లు గెలిచి కాంగ్రెస్ పార్టీ పుంజు కుంటుందా బీసీలు టిపిసిసిగా ఉంటే పార్టీ పంచుకోదా ??.

### బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్

**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (మర్చి 17)ప్రతినిధి :** రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి బీసీల పట్ల తనకున్న మనస్తత్వాన్ని తేట తెల్లం చేశారని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ జగ్గారెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు అయితే వంద సీట్లు గెలుస్తామని,కాంగ్రెస్ పార్టీ బలంగా పుంజుకుంటుందని మాట్లాడటం ఆయనకున్న కులపిచ్చి మరియు బీసీలు అంటే చిన్న చూపేనని అన్నారు. ఆయన మాటలు బీసీ పిసీసీ అధ్యక్షుడునీ అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ వ్యక్తి పీసీసీ అధ్యక్షుడు అయితే ఓర్వలేక పోతున్నారని ఈరోజు బీసీ బిడ్డ టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలోనే రెండు ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా గెలుపొందారని సర్పంచి మరియు మున్సిపల్



ఎన్నికల్లో 80 శాతం పైగా గెలిపించి మహేష్ కుమార్ గౌడ్ తన సత్తా చాటారని ఈ విషయం కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి తెలియదా అని ప్రశ్నిస్తున్న. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి బీసీలు అంటే మొదటి నుంచి చిన్న చూపేనని అన్నారు. నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా బీసీ అయితే కూడా ఓర్వలేకే అతనిని చాలా ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. వెంటనే కోమటిరెడ్డి వెంకట్రెడ్డి అతని వ్యాఖ్యలు వెనుక తీసుకోవాలని లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురిగాక తప్పదని లింగం గౌడ్ హెచ్చరించారు.

## జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని సమావేశం

**ఆలేరు మార్చి 17 ప్రభాత సూర్య:** జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కోసం ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ జయరాజు సూచనల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. సంస్థ కార్యదర్శి వి మాధవి లత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి ఆర్ అజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ, మార్చి 28వ తేదీ శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్, మోటార్ యాక్సిడెంట్, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ వంటి కేసులను ఎక్కువగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ స్థాయి వరకు ప్రచారం



నిర్వహించి ప్రజలకు లోక్ అదాలత్ ప్రాముఖ్యతను వివరించాలని, సంబంధిత కక్షిదారులకు ముందుగానే నోటీసులు అందజేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతిరోజూ ప్రీ-సిట్టింగ్స్ నిర్వహిస్తూ, పరస్పర చర్చల ద్వారా కేసులను ముందుగానే పరిష్కరించే అవకాశం ఉందని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా వేగవంతమైన, ఖర్చు తగ్గించే న్యాయ సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ బి హరిబాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వనమా రాజు, ఉపాధ్యక్షులు టి. హరికృష్ణ, ట్రెజరర్ రవికుమార్, న్యాయవాదులు జూకంటి రవీందర్, సీసా శ్రీనివాస్ గౌడ్, రావుల రవీందర్ రెడ్డి, భీమ గాని శ్రీనివాస్ గౌడ్, కె.వి ప్రసాద్, వంగరి శివకుమార్, తోటకూరి రాజు, సామల రమేష్, సంపత్, మొరిగాడి కృష్ణ, గురుమూర్తి, ఏపీపీవో పద్మజ, ఆలేరు సీఐ ఏలాద్రి, మోటకొండూరు ఎస్ఐ అశోక్, గుండాల ఎస్ఐ తేజం రెడ్డి, ఆత్మకూర్ సీఐ హనుమంతు నాయక్, కోర్టు సిబ్బంది, పోలీసు అధికారులు పాల్గొన్నారు.




## డైట్ ఉన్నత పాఠశాల లో వినియోగదారుల దినోత్సవం - హెచ్ఎం చందు నాయక్

**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణం మిర్యాలగూడ రోడ్డులో గల డైట్ పాఠశాలలో మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల గొల్లగూడ డైట్ ప్రధాన ఉపాధ్యాయులు అధ్యక్షతన మంగళవారం వినియోగదారుల దినోత్సవం ఘనంగా నిర్వహించి ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చింతమల్ల గురవయ్య కన్వీనర్ డిసిఐసి నలగొండ, ఏలే వెంకటేశం రాష్ట్ర కార్యదర్శి సి ఏ టి సి ఓ లు హాజరై మాట్లాడారు. సమాజం చైతన్యమై ప్రశ్నించినప్పుడే నాణ్యమైన వస్తువు సేవలు అందుతాయని, దీనికి యువకులు, విద్యార్థులు, ముందుండాలని పిలుపునిచ్చారు. వినియోగదారుడు కల్తీ లేని ఆహార పదార్థాలు, వస్తువులు, పొందటానికి హక్కులు కలిగి ఉన్నారని ఏ వస్తువులు కొన్న రసీదు తప్పనిసరిగా పొందాలని తెలిపారు. ఈ సమావేశంలో కల్తీ వస్తువులు,నాణ్యత గల వస్తువులను ఇలా సులభంగా గుర్తించ వచ్చో ప్రదర్శన ద్వారా చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే నరసింహారావు అడ్వకేట్, ఎండి అస్మా వైస్ ప్రెసిడెంట్ డి సి ఐ సి, మనోహర్ ప్రధాన కార్యదర్శి డి సి ఐ సి, పి శ్రీదేవి, ఏడుకొండలు, చంద్రమౌళి, సరళ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి... మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్..



**ఆలేరు మార్చి 17 ప్రభాత సూర్య..:** రైతు భరోసా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ అన్నారు. రైతుల సంక్షేమ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే రైతులు ముఖ్యమైన పత్రాలను సమర్పించవలసి ఉంటుందని అన్నారు. రైతు భరోసా దరఖాస్తు ఫారం, భూమి పాసుబుక్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, తప్పనిసరి జమ చేయాలని చెప్పారు. ఈ పత్రాలను కొలనుపాక గ్రామంలో రైతు వేదికలో సమర్పించవచ్చని తెలిపారు. దరఖాస్తులు సమర్పనకు చివరి తేదిగా 25 మార్చి 2026 నిర్ణయించినట్లు తెలిపారు. కావున అర్హులైన రైతులందరూ చివరి తేదీ ముందే తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.

## ఎస్సీలకు సబ్సిడీపై ఈ-వాహనాలు, సోలార్ పంపుల దరఖాస్తులకు ఆహ్వానం..

**మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి..**



**ఆలేరు, మారి 17 ప్రభాత సూర్య:** జిల్లా కలెక్టర్ సూచనల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవ సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి ఎస్సీ వర్గాల అర్హులైన అభ్యర్థులకు సబ్సిడీపై పలు పథకాలు అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ పథకాలలో భాగంగా విద్యుత్ ద్విచక్ర వాహనాలు, విద్యుత్ మూడు చక్రాల వాహనాలు,సోలార్ యూనివర్సల్ పంప్ సెట్లు,వ్యవసాయానికి సంబంధించిన పరికరాలు అందించనున్నట్లు వెల్లడించారు.అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ బీజాన బాలమణి భాస్కర్, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మార్చి 17 నుండి మార్చి 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఆన్లైన్లో ాదీవీమీ ద్వారా పూర్తిచేసిన దరఖాస్తులను డౌన్లోడ్ చేసుకుని సంబంధిత మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

## యూత్ డెవలప్మెంట్ కార్యక్రమంపై అవగాహన

**ఆలేరు మార్చి 17. ప్రభత సూర్య:** పట్టణంలోని ఆదర్శ్ నగర్ కాలనీ మూడవ వార్డులో తిలక్ యూత్ అసోసియేషన్ సభ్యులు క్రీడా సామగ్రి కోసం మేరా యువ భారత్ నల్గొండ ప్రతినిధులకు అప్లికేషన్ సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన యూత్ డెవలప్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న యువతకు ప్రభుత్వ తరఫున అందుబాటులో ఉన్న పథకాలు, అవకాశాలపై వివరించారు. యువత తమ ప్రతిభను మెరుగుపరుచుకుని క్రీడలు, సామాజిక కార్యక్రమాల్లో ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మండల యువజన సంఘాల సమితి అధ్యక్షుడు తాళ్లపల్లి మహేష్, తిలక్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. శ్రీనివాస్, సభ్యులు భాను, చిక్కరాజు, రవికుమార్, రఘు, రంజిత్, ప్రేమ్ చందర్, మెతుకు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ మైనార్టీ గురుకుల పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలి....
- విద్యార్థులు మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలి...
- విద్యార్థుల డార్మెంటరీ హాల్ పరిశీలన....
- పది విద్యార్థులకు ఆల్ ది బెస్ట్....
- యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**చౌటుప్పల్,మార్చి 16, ప్రభాత సూర్య :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న మైనారిటీ వెల్ఫేర్ పాఠశాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని, విద్యార్థులకు బోధించేందుకు ఎంతమంది టీచర్లు ఉన్నారని ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని, ఎప్పటికప్పుడు తాజాగా ఉన్న కూరగాయలు మాత్రమే వంటకు ఉపయోగించాలన్నారు. విద్యార్థులకు భోజనం వడ్డించే ముందు అధికారులు తప్పనిసరిగా రుచి చూసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలన్నారు. పాఠశాల వంటగదిని పరిశీలించి విద్యార్థులకు వండుతున్న భోజనాన్ని స్వయంగా ఆయన పరిశీలించారు. విద్యార్థుల డార్మిటరీ హాల్ ను కలెక్టర్ పరిశీలించి గదిలో సీలింగ్ ఫ్యాన్లు అన్ని పని చేస్తున్నాయా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లను పరిశీలించగా టాయిలెట్స్ పరిశుభ్రంగా లేవని,తలుపులు కూడా సరిగా లేవని వెంటనే మరమ్మతులు చేయించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.అనంతరం 10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ... పరీక్షలు జరుగుతున్నందున కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలని,వెనుకబడిన సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదవాలని విద్యార్థులకు కలెక్టర్ సూచనలు చేశారు. పరీక్షలు వ్రాసే సమయంలో భయాందోళనకు గురి కాకుండా మంచి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలన్నారు.10 వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం ద్వారా భవిష్యత్ లో ఉన్నత చదువులకు వెళ్ళవచ్చని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి మంచి మార్కులతో పాస్ అవ్వాలని కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలకృష్ణ, సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కాచారంలో ఘనంగా మాస శివరాత్రి ప్రత్యేక పూజలు

### నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ క్రైమ్ కంట్రోల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ బోర్డ్ డైరెక్టర్ ను సత్కరించిన డాక్టర్ వంగపల్లి



**ఆలేరు మార్చి 17 ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సమీప కాచారం కైలాసపురం లోని శ్రీ రేణుక వాసవి బసవలింగేశ్వర దేవాలయములో మాస శివరాత్రి మంగళవారం సందర్భంగా వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణలతో పరమశివునికి అన్న పూజ మరియు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. రఘునాథపురం వాస్తవ్యులు బిజ్జాల విశ్వనాథం నిర్మలదంపతులు అమ్మవారికి సారె చీరే ఒడి బియ్యం సమర్పించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన NHRACCCI నేషనల్ బోర్డు డైరెక్టర్ సామ శ్రీధర్ ను ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు. పూజా కార్యక్రమాలు అనంతరం హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ప్రజలకు అభయ హస్తం అందిస్తూ భక్తుల కోరికలు నెరవేరుస్తున్న అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని సామాన్య మానవులుగా ఈ దేవాలయాన్ని సందర్శించుకుని ఎంతో గొప్ప మహనీయులుగా ఎదిగిన ఎంతోమంది ఉన్నారని వారిలో మీరు కూడా ఒకరు కావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ వాస్తవ్యులు బి నాగరాజు పద్మావతి , బి శ్యాంసుందర్ సుకన్య , గంగిశెట్టి నరహరి అంజూర , బచ్చన్నపేట వాస్తవ్యులు బిజ్జాల వీరేశం భారతమ్మ దంపతులు , నాగులూరి అశోక్ సుజాత,కాపర్తి ప్రభాకర్ సునీత దంపతులు , మంచన అరుణా శర్మ , వరలక్ష్మి , సుబ్బు శర్మ , వీణ , జహీరాబాద్ వాణి రేణుక,విజయకుమార్ , రాధిక , ఉదయగిరి సుజాత , శ్రీనివాస్, భువనగిరి గాజుల చంద్రమౌళి సుమలత, వరంగల్ వాస్తవ్యులు సలేంద్ర భారతమ్మ , పి జనార్దన్ మాధవి గీతాంజలి స్కూల్ మిర్యాలగూడ ప్రిన్సిపల్ సుజాత శ్రీనివాస్ రెడ్డి దంపతులు,చింతల్ గోపికృష్ణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో బీజేపీ ఐటీ విభాగానికి కొత్త ఇన్చార్జ్ వెంకట్ రమణ గుప్త నియామకానికి నేతల అభినందనలు

**గండిపేట్ : సూర్యా ప్రతినిధి:** బీజేపీ రంగారెడ్డి జిల్లా ఐటీ ఇన్చార్జ్గా నియమితులైన వెంకట్ రమణ గుప్తకు మైలార్దేవ్పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. బాబుల్ రెడ్డి నగర్కు చెందిన వెంకట్ రమణ గుప్త బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. వెంకట్ రమణ గుప్త 2001 సంవత్సరం నుంచి బీజేపీకి అంకితభావంతో సేవలందిస్తూ, పార్టీ సిద్ధాంతాలు మరియు నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఐటీ రంగంలో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పనిచేస్తూనే, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ నిజాయితీ గల కార్యకర్తగా గుర్తింపు పొందారు.ఈ సందర్భంగా నిర్వహించిన శాలువా సన్మానం కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర నాయకులు అడికే రాజు, వై నర్సు రెడ్డి, బల్ల శ్రీనివాస్ యాదవ్, గురుడి అంజి, కొండల, వేణు, జోగు విజయ్, ప్రేమ్, మహేష్, వినోద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు అంశంపై వ్యాసరచన బహుమతులు అందజేత



**మిర్యాలగూడ మార్చి 17:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని సీతారాంపురం సెక్టార్ లోని నందిపాడు జడ్పిహెచ్ఎస్ లో మంగళవారం సిడిపిఓ రేఖల మమత ఆదేశాల మేరకు బేటీ బచావో బేటి పడావో లో భాగంగా బాల్యవివాహాలు అనే అంశం పై పిల్లలకు వ్యాసరచన పోటీలను నిర్వహించి పోటీలో ప్రతిభ కనబరిచిన బాలికలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు బహుకరించారు. సూపర్వైజర్ సిహెచ్. పద్మ మాట్లాడుతూ ఆడపిల్లల భృణహత్యలు నివారించా లన్నారు. ఆడపిల్లలు పుట్టినచో వద్దనుకునే వారు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఊయలలో వేయాలని ఆడపిల్లలను అక్రమ దత్తత ఇవ్వరాదన్నారు. ఆడపిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతితల్లి తండ్రిది మొదటి బాధ్యతన్నారు. ఆడపిల్లలను రక్షించుకోవటం మనందరి పైన బాధ్యత ఉంది, ప్రస్తుత కాలంలో మొబైల్ లొ అనేకరకాల యాప్స్ ల వలన ఆడపిల్లలు ఫ్రెండ్స్ రిక్వెస్ట్ పేరిటప్రభావితమై అబ్బాయిలకు లొంగిపోయి ఎన్నో మోసాలకు గురవుతున్నారు. నలుగురిలో అవమానం తట్టుకోలేక తన ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు ఇందుకు కారణం తెలిసి తెలియని వయస్సులో అవతలి వ్యక్తి చెప్పే మాయమాటలకు లొంగిపోవడం జరుగుతుందని ఇలాంటి క్రైమ్స్ కు ఆడపిల్లలు దూరంగ ఉండాలని ఎవరైనా తెలియని వ్యక్తి మీ వివరాలు అడిగినట్లయితే వారికీ ఎటువంటి వివరాలు ఇవ్వకుండా 100కు కాల్ చేసి అక్కడి సమాచారాన్ని పోలీస్ వారికి చేరావేయాలని ఆలాగే బాల్యవివాహాలను అరికట్టాలని, ఆడపిల్లలకు 18సంవత్సరాలు , మగపిల్లలకు 21 వ సంవత్సరాల వయస్సు పూర్తయ్యేంత వరకు వివాహాలు జరపరాదని. చట్టరీత్యానేరమని, శిక్షార్హులవుతారని అవగాహన కల్పించారు .ఆడపిల్లల్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత, అలాగే ఆడపిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ఆడపిల్లలకి ఎలాంటి ఆపద వచ్చినా అక్కున చేర్చుకోవడానికి బాలసదనాలు ఉన్నాయన్నారు. టోల్ ఫ్రీ నెంబర్లు 1098 , 181,112, 100లకు కాల్ చేసి తెలియపరచాలన్నారు. గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ గురించి, ఆడపిల్లల చదువు గురించి, ఆడపిల్లల భద్రత గురించి, అక్రమ దత్తత గురించి,పిల్లలు డ్రాప్ ఔట్ కాకుండా, అందరూ చదువుకోవాలని, బాల్య వివాహాలు చేసుకోకూడదని , అందరూ చదువుకొనేల చూడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నరు. కార్యక్రమంలో సూపర్వైజర్ సిహెచ్.పద్మ జడ్పీహెచ్ఎస్ నందిపాడ్ హెచ్ఎం రాఘవరెడ్డి, 11వ వార్డ్ కౌన్సిలర్ అంజిబాబు, ఎఎన్ఎమ్ హేమలత, స్కూల్ టీచర్ జానయ్య,సావిత్రి, అంగన్వాడి టీచర్స్ సునీత, మంగ, ఆశ వర్కర్స్ నాగమణి, ఉషా స్కూల్ పిల్లలు పాల్గొన్నారు




## పిరంచెరువు గ్రామంలో ముస్లిం మహిళలకు రంజాన్ ఈద్ తోఫాలు పంపిణీ

**గండిపేట్ : సూర్య ప్రతినిధి:** పిరంచెరువు గ్రామంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం మహిళలకు ఈద్ తోఫాలు పంపిణీ చేశారు. రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు దప్పు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈద్ తోఫాలను మహిళలకు అందజేశారు. రంజాన్ మాసంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పేద ప్రజలకు సహాయం అందుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అబ్దుల్ రజాక్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ సాదిక్, మహమ్మద్ ఆమిన్, షేక్ మక్బూల్, సయ్యద్ అలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో బోర్ మరమ్మత్తు : డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనంజయ



**గండిపేట్ : సూర్యా ప్రతినిధి:** లక్ష్మిగూడా రాజీవ్ గృహకల్ప ఫేస్-1లో వాటర్ సంప్ బోర్ దెబ్బతినడంతో తాగునీటి సమస్య తలెత్తింది. విషయం తెలుసుకున్న మైలార్ దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనంజయ, మాజీ అధ్యక్షుడు టి. ప్రేమ్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. తదుపరి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో అధికారులను వెంటనే పిలిపించి బోర్‌ను మరమ్మతు చేయించారు. దీంతో కాలనీ ప్రజల తాగునీటి సమస్య తక్షణమే పరిష్కారమైంది. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తో పాటు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు శరణమ్మ, తిరుపతి గౌడ్, బండారి యాదగిరి నేత, సిద్ధి రాములు, ఎండి వాజిద్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఒకటో వార్డు సంతోష్ నగర్ కాలనీలో సంతోష్ యూత్ డెవలప్మెంట్ కార్యక్రమం పై అవగాహన తాళ్లపల్లి మహేష్..



**ఆలేరు మార్చి 17 ప్రభాత సూర్య :** పట్టణంలోని ఒకటో వార్డు సంతోష్ నగర్ కాలనీలో సంతోష్ యూత్ అసోసియేషన్ సభ్యులు క్రీడ సామాగ్రి కోసం మేరా యువ భారత్‌లి నల్గొండ వారు నిర్వహించే యూత్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో పాల్గొని యువతకు ప్రభుత్వం తరఫున వచ్చే కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల యువజన సంఘాల సమితి అధ్యక్షుడు తాళ్లపల్లి మహేష్, సంతోషి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బోట్ల రంజిత్ ,యూత్ సభ్యులు వంశీ,సుకృత్,నాఖ మహమూద్ శ్రీకాంత్,శివ ప్రసాద్, సాగర్ తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి ..

### సిపిఐ జిల్లా కార్యదర్శి యనాల దామోదర్ రెడ్డి ...

**ఆలేరు మార్చి 17 ప్రభాత సూర్య:** ఆలేరు మండలంలో అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కొలనుపాక గ్రామంలో సర్వేనెంబర్ 8లో సుమారు మూడు ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ పేదలు చాలా రోజులుగా గుడిసెలు వేసుకొని పోరాటం కొనసాగిస్తున్నారని అన్నారు. గతంలో ఎమ్మెల్యేకు, కలెక్టర్కు, ఆర్డీవోకు, ఎమ్మార్వో ను కలిసి పలుసార్లు వినతి పత్రాలు సమర్పించిన సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ కొలనుపాకలో గత ఏడాది కాలంగా పేదలు ఆ భూమిపై గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూ పోరాట కమిటీ సభ్యులు పార్వతి, కావడి సంధ్య, మోతే భవాని, కొమ్ము అరుణ, నర నర్ర సరిత, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కందుల మధు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, గ్రామ శాఖ కార్యదర్శి స్వామి తదితరులు పాల్గొన్నారు.



# రాంబాగ్‌లో ప్రభుత్వ భూమి రక్షణ: ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు ప్రజల కృతజ్ఞతలు



**గండిపేట్ : సూర్య ప్రతినిధి:** రాంబాగ్ పరిసర ప్రాంతాల్లో దేవాలయాల చుట్టూ ఉన్న ప్రభుత్వ భూమిని అక్రమ ఆక్రమణల నుంచి రక్షించడంలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కీలక పాత్ర పోషించినట్లు స్థానిక ప్రజలు తెలిపారు. ఈ మేరకు వారు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాంబాగ్ రామాలయం, శివాలయం, కాలా హనుమాన్ దేవాలయం పరిసరాల్లో ఉన్న ప్రభుత్వ భూమిపై కొంతకాలంగా ఆక్రమణలు కొనసాగుతున్నాయి. ఈ సమస్యపై రాంబాగ్, పాండురంగ నగర్, హుడా కాలనీ, అత్తాపూర్, నంది ముసలైగూడ, హైదర్‌గూడ, ఉప్పర్‌పల్లి, శాంతి నగర్ ప్రాంతాల ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సంబంధిత అధికారులతో సమన్వయం చేసి ఆక్రమణలను తొలగించే చర్యలు చేపట్టించారు. దీంతో దేవాలయాల పరిసర ప్రాంతం మరియు ప్రభుత్వ భూమి రక్షించబడిందని ప్రజలు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యేకు స్థానికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంస్థలు, స్థానిక బస్తీ నాయకులు కలిసి సహకరించారు. ఈ కార్యక్రమంలో సామా ఇంద్రపాల్ రెడ్డి, అమరేందర్ భాస్కర్ గౌడ్, మిద్దెల సురేష్ రెడ్డి, ఎన్. మల్లారెడ్డి, కొమురయ్య, విజయ్ వెంకట్ రెడ్డి, మయ్యడం రామేశ్వర్ రావు, వనం శ్రీరామ్ రెడ్డి, కొలన్ సుభాష్ రెడ్డి, బంటి రాజు, గణేష్, అమర్ రెడ్డి, రాజు పల్వాన్, లక్షణ్ పాల్గొన్నారు.

# శివపురి కాలనీలో సమస్యల వెల్లువ

**బీఆర్ఎస్ మీ సమస్య మా బాధ్యత పర్యటన**

**గండిపేట్ : సూర్య ప్రతినిధి:** మణికొండ పరిధిలోని శివపురి కాలనీలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మీ సమస్య--మా బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కాలనీలో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. కాలనీలో ప్రధానంగా సీసీ రోడ్లు నిర్మాణ సమయంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు సరైన రక్షణ కల్పించకపోవడం వల్ల మాన్హోల్స్‌లో మట్టి చేరి మురుగు తరచూ బయటకు పొర్లిపోతుందని ప్రజలు వాపోయారు.





లే అవుట్‌లో గుర్తించిన ఓపెన్ స్పేస్‌ను ఇప్పటివరకు మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకోకపోవడంతో, అక్కడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేశారు. వెంటనే ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుని కాంపౌండ్ వాల్ నిర్మించి హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. విద్యుత్ సమస్యల విషయంలో రోడ్ నం.2లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను అప్‌గ్రేడ్ చేయాలని, గణేష్ మండపం వద్ద ఓవర్‌హెడ్ కేబుల్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే మలుపుల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాలనీలో పరిశుభ్రత లోపం తీవ్రంగా ఉందని, ముఖ్యంగా క్రిస్టియన్ సమాధి స్థలం మరియు బుల్కాపూర్ నాళా చెత్తతో నిండిపోయి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని గుర్తించారు. శివపురి కాలనీ సమీపంలోని ఆర్టీఏ కార్యాలయం




కారణంగా తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని, ముఖ్యంగా మహిళలు, పిల్లలు రహదారిపై ప్రయాణించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కాబట్టి ఆ కార్యాలయాన్ని ఇతర అనుకూల ప్రదేశానికి తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణరావు, సుమనాలిని, శ్రీధర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు....

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి..

### తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ఎలిమినేటి నరసింహా రెడ్డి

**తుర్కయంజాల్,ప్రభాత సూర్య:** తెలంగాణ రాష్ట్ర బిజెపి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చని హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ కి బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగిందని కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదని అన్నారు. యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదని ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన



పరిస్థితి ఏర్పడుతోందని, అర్హులైన లబ్దిదారులకు వెంటనే ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని,భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు పరిష్కారం కాలేదని, ఆ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో బోసుపల్లి ప్రతాప్, కొండ్రు పురుషోత్తం,నోముల కార్తీక్, బచిగల్ల రమేష్, మల్లెల ప్రేమ్, సురేష్ నందగిరి, సురేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న మిత్రుడికి అండగా నిలిచిన పదో తరగతి పూర్వ విద్యార్థులు

### మానవత్వాన్ని చాటుకున్న స్నేహం.

**మర్రిగూడ, ప్రభాత సూర్య :** నాంపల్లిలోని ఒక గోదాంలో జరిగిన ఊహించని షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో తన ఇద్దరు చిన్నారులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న పదో తరగతి మిత్రుడు తోకల యాదయ్యకు అతని తోటి విద్యార్థులు అండగా నిలిచారు. తమ స్నేహితుడి కుటుంబానికి జరిగిన ఈ తీరని నష్టాన్ని చూసి చలించిపోయిన పదో తరగతి పూర్వ విద్యార్థులందరూ కలిసి, తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని సేకరించి యాదయ్యకు అందజేశారు. "చదువుకున్న రోజుల్లో పెనవేసుకున్న స్నేహం కేవలం జ్ఞాపకాలకే పరిమితం కాకూడదని, ఆపదలో ఉన్న మిత్రుడిని ఆదుకోవడమే నిజమైన స్నేహమని" ఈ సందర్భంగా వారు చాటిచెప్పారు. ఈ కష్ట సమయంలో యాదయ్య కుటుంబానికి ధైర్యం చెబుతూ, తమ వంతు చిన్న సాయం అందించిన ప్రతి ఒక్క మిత్రుడికి కృతజ్ఞతలు తెలిపారు. తోటి మిత్రులందరూ కలిసి చేసిన ఈ ఆలోచన మరియు సాయం పట్ల పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.